# ఆదిలాబాద్



# వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 13, డిసెంబర్ 2025




## ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్

**★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బరువు తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు, హెచ్ఐవి ఎయిడ్స్ రోగులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యయ ప్రయాసను తగ్గించడంతో పాటు రోగులకు వైద్య సేవలు చేరువలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ తో పాటు ఒక సాంకేతిక నిపుణుడు, ఒక సూపర్వైజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సమన్వయకర్త సురేందర్, డి.పి.ఓ. ప్రశాంతి పాల్గొన్నారు.

## తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్‌దే..

**✪ కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరిచి అభ్యర్థులను గెలిపించండి**

**✪ డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి**



తాండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కే దక్కుతుందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అచ్చలాపూర్, రాజీవ్ నగర్, మాదారం గ్రామాలలో మిత్రపక్షాల పరిచిన సర్పంచులు, వార్డు సభ్యుల అభ్యర్థుల తరఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాదారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ కుమార్ కుటుంబాలే బాగుపడ్డాయని, తెలంగాణ ప్రజలు మోసపోయారని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో మళ్లీ మోసం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లోకి వస్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో..

## భవిత కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో ఏఐ ల్యాబ్ ప్రారంభం

**✤ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

ప్రత్యేక అవసరాలు గల పిల్లల నైపుణ్యాభివృద్ధికి కృత్రిమ మేధ (AI) ఆధారిత బోధన ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం డైట్ కళాశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అభ్యాసన సామర్థ్యాలను మిగతా 2లో..



## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు

**✻ జిల్లా ఎస్పీ నితికా పంత్**



ఆసిఫాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

జిల్లాలో రెండో విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 14 న బెజ్జూర్, చింతలమానేపల్లి, దహేగాం, కౌటాల, పెంచికల్పేట్, సిర్పూర్ టి మండలాల పరిధిలో 113 సర్పంచ్ స్థానాలు, 992 వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహించే ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి, అనగా 12న సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలి ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, మిగతా 2లో..

## బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**✻ చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

జైపూర్, ప్రభాతవార్త

టేకుమట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి భాస్కర్ల శ్రీకాంత్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్, చెన్నూరు మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భాస్కర్ల శ్రీకాంత్ ఎన్నికల ప్రచారంలో బాల్క సుమన్ పాల్గొన్నారు. బాల్క సుమన్ టేకుమాట్ల గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి బాస్కర్ల శ్రీకాంత్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టేకుమట్ల మిగతా 2లో..



## భవిత కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో ఏఐ ల్యాబ్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేయడానికి రూపొందించిన ఆధునిక యంత్రాలు, మౌలిక వసతులతో కూడిన ఏఐ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏఐ ల్యాబ్ ప్రారంభంతో పిల్లల కమ్యూనికేషన్, అభ్యాస నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆధునిక సాంకేతిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ట్రెస్టిల్, కోబో టాబ్లెట్, శితీది 2.0 సెల్, డిజిటల్ స్పీచ్ ట్రైనర్, గ్రూప్ హెయరింగ్ కిట్స్, తితిది కిట్స్, డిజిటల్ స్పీచ్ థెరపీ పరికరాలు, సహాయక సాఫ్ట్‌వేర్ ద్వారా పిల్లల్లో అభ్యాస, కమ్యూనికేషన్ సామర్థ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఉట్నూర్‌లోని వికాసం పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధుల సమీకరణతో పాటు బోధన సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. పెన్షన్, ఇతర సమస్యలు ఉంటే తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయించుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, కోఆర్డినేటర్ తిరుపతి, రిసోర్స్ పర్సన్లు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు

(మొదటిపేజీ తరువాయి)

నిఘా బృందాలు, ఏరియా డామినేషన్ పార్టీలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికల కోసం 665 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 197 మంది ఇతర శాఖల సిబ్బందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నెల 12 న సాయంత్రం 5 గంటల నుంచి మద్యం దుకాణాలు మూసి ఉంచాలని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా

**- మాదారం సర్పంచ్ (కాంగ్రెస్) అభ్యర్థి కుశనపల్లి లక్ష్మీనారాయణ**

తాండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అందరి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి శాయ శక్తుల కృషి చేస్తానని తాండూర్ మండలం మాదారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మీనారాయణ (కాంగ్రెస్) హామీ ఇచ్చారు.. మాదారం సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మీనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులతో వార్డులలో తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానని వివరిస్తున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకుల సహకారంతో పంచాయతీకి అభివృద్ధికి అధిక నిధులు మంజూరుకు కృషి చేస్తానని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇస్తున్నారు. తనకు ఎన్నికల సంఘం కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరుతున్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

సిర్పూర్ (టి), ప్రభాతవార్త:



సిర్పూర్‌లోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వోడ్డేటి నాగమణికి మద్దతుగా ర్యాలీని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూర్ టౌన్ అభివృద్ధిలో పుష్కరకాలం వెనుకబడిందని, గతంలో ఉన్న నాయకులు ఎన్నడూ సిర్పూర్ టౌన్‌ను పట్టించుకోలేదని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రైల్వే స్టేషన్ నుండి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణం పూర్తయిందని పక్కన సైడ్ డ్రైన్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సిర్పూర్ టౌన్లో ప్లే గ్రౌండ్ లేని లోటు కాబోయే సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని తెలిపారు. అలాగే పెండింగ్ సమస్యలు పరిష్కరించి సిర్పూర్ టౌన్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసి పలు రైళ్లు ఇక్కడ ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడి విలాస్ నేరెళ్ల అశోక్ బనర్కర్ సాయి బండ రవి దుర్గం ప్రశాంత్ నల్గొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ టేకుమట్ల గ్రామం అభివృద్ధి చెందాలంటే నిజాయతి కల్గిన నాయకుడు సర్పంచ్‌గా ఉండాలని అన్నారు. సేవ చేయాలనే దృఢ సంకల్పంతో బాస్కర్ల శ్రీకాంత్ ముందుకు రావడంతో బీఆర్ఎస్ పార్టీ బలపర్చి ప్రోత్సహించినట్లు తెలిపారు. మన బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్ల శ్రీకాంత్ ఫుట్ బాల్ గుర్తుకు మీ అమూల్యమైఓటేసి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించారని, 200 నుండి పెన్షన్‌ను 2016 పెంచినట్లు తెలిపారు. తెలంగాణ కోసం నిత్యం ఆలోచించే బీఆర్ఎస్ మండల సర్పంచ్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని కోరారు. శ్రీకాంత్ ప్రచారానికి నియోజకవర్గం నలుమూలల నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారని, స్థానికంగా ఉన్న టేకుమట్ల ఓటర్లు ఈ నెల 17న జరిగే మూడో విడత పోలింగ్‌లో పాల్గొని భాస్కర్ల శ్రీకాంత్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజరమేష్, మేడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్‌దే..

(మొదటిపేజీ తరువాయి)

నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చెందుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లో సుపరిపాలన, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందనీ, కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు బలపరిచిన సర్పంచ్ వార్డు స్థానాల అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాదారం సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మీనారాయణ,వార్డు సభ్యులను గెలిపిస్తేమాదారంలో కోతుల బెడదను అరికడతామని, లేనిపక్షంలో రాబోయే ఎంపీటీసీ ఎన్నికలలో మాదారం కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థికి ఓటు వేయొద్దని సూచించారు. ఓపెన్ కాస్ట్ పేరుతో ఎవరు ఆందోళన చెందవద్దనీ, మాదారం గ్రామ పరిరక్షణకై శాయశక్తులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికై తొలిసారి మాదారంకు వచ్చిన రఘునాథ్ రెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మీనారాయణ, నాయకులు పేరం శ్రీనివాస్ బయ్య మొగిలి, రత్నాకర్ రావు, సుభాష్, గట్టు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళల క్రీడా పోటీలు

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నస్పూర్ సిఈఆర్ క్లబ్‌లో గురువారం సాయంత్రం మహిళలకు, పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శ్రీరాంపూర్ సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు బాంబ్ బ్లాస్ట్, టగ్ ఆఫ్ వార్, త్రో బాల్ వంటి పోటీలు నిర్వహించగా, చిన్నారులకు 50 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. మహిళలు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 23న బహుమతులు అందిస్తామని ఉమారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, సీనియర్ పీవో ఎస్. సురేందర్, ఏఐటీయూసీ నాయకులు కొట్టే కిషన్ రావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ నర్సయ్య, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, సేవా కార్యదర్శి కొట్టే జ్యోతి, సేవా సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలి

నస్పూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల విధులకు హాజరయ్యే సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి స్పెషల్ లీవ్ కాకుండా ఆన్ డ్యూటీ (ఓ.డి) మస్టర్ ఇవ్వాలని హెచ్ఎంఎస్ అధ్యక్షులు తిప్పారపు సారయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్పెషల్ లీవ్ ఇవ్వడం వల్ల కార్మికులు ప్లే డేలు, బోనస్, లాభాల వాటాల్లో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ టీచర్లకు ఓ.డి ఇస్తున్నప్పుడు సింగరేణి ఉద్యోగులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. గుర్తింపు, ప్రాతినిథ్య సంఘాలు ఈ విషయంలో విఫలమయ్యాయని, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, ఎన్నికల విధులకు వెళ్లే సెక్యూరిటీ సిబ్బందికి స్పెషల్ లీవ్ కాకుండా ఓడి మస్టర్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల పనులు పరిశీలన

వేమనపల్లి, ప్రభాతవార్త



వేమనపల్లి మండలంలోని సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. బాలుర ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలకు అందించాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రాల వారిగా విభజించిన పనులను పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. వీరి వెంట ఎంపిడిఓ కుమారస్వామి అధికారులు ఉన్నారు.



## భద్రతా ప్రమాణాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

**- ఎస్సార్పీ1 గనిలో ఘనంగా 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు**

**- శూన్య ప్రమాదాల దిశగా సాగాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపు**

నస్పూర్, ప్రభాతవార్త

బొగ్గు ఉత్పత్తిలో భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ1 గనిలో రక్షణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీఎం మునిగంటి శ్రీనివాస్, రక్షణ వారోత్సవాల ఇన్‌స్పెక్షన్ కమిటీ కన్వీనర్ (జీఎం హెచ్.ఆర్.డి) ఆర్. విజయ ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సార్పీ1 గని 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమని, ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఉద్యోగుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రతి ఉద్యోగి భద్రత ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులందరూ శూన్య ప్రమాదాల లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్పెక్షన్ కమిటీ కన్వీనర్ ఆర్. విజయ ప్రసాద్ మాట్లాడుతూ, గనిలో చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని ప్రశంసించారు. ఇక్కడి ఉద్యోగులు భద్రతా ప్రమాణాలను పాటిస్తూనే, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తారన్న నమ్మకం తనకు ఉందని తెలిపారు. బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలోని గనులన్నీ రక్షణ పద్ధతులకు పెద్దపీట వేస్తూ బొగ్గు ఉత్పత్తికి పాటుపడుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య, గని ఏజెంట్ జి. రవి కుమార్, ఏరియా రక్షణ అధికారి విజయ్ కుమార్, గని మేనేజర్ ఆత్మారాం సహాని, గని రక్షణ అధికారి చంద్ర ముర్ము, పిట్ కార్యదర్శి పి. పరశురాములు, ఇన్‌స్పెక్షన్ కమిటీ సభ్యులు, రక్షణ కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జి విద్యాధికారి దీపక్ తివారి**

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త



నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇంచార్జి విద్యాధికారి దీపక్ తివారి అధికారులకు సూచించారు. శుక్రవారం సిర్పూర్ (టి) మండలంలోని టీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఆర్.జె.సి (గర్ల్స్)లో నవోదయ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లతో కలిసి పర్యవేక్షించారు. ఏర్పాట్లపై జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ రేపాల కృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఇందుకోసం పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పరీక్ష సజావుగా సాగడంపై దృష్టి సారించి, నిబంధనల ప్రకారం భద్రతా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. కుమ్రం భీం జిల్లా వ్యాప్తంగా 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సెయింట్ మేరీ హై స్కూల్ జనకాపూర్ ఆసిఫాబాద్, తెలంగాణ మోడల్ స్కూల్, ఆసిఫాబాద్, జవహర్ నవోదయ విద్యాలయం, కాగజ్ నగర్, సెయింట్ క్లారెట్ హై స్కూల్, కాగజ్ నగర్, జెడ్.పి.ఎస్.ఎస్, సిర్పూర్ టీ, టీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఆర్.జె.సి (గర్ల్స్), సిర్పూర్ (టి) పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు.

# రక్షణలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలి

**56వ రక్షణ పక్షోత్సవాలలో జివిటిసి, మందమర్రిలో తనిఖీలు - తనిఖీలలో పాల్గొన్న సేఫ్టీ కమిటీ కన్వీనర్, ఏరియా అధికారులు**

మందమర్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మందమర్రి జివిటిసిని 56వ రక్షణ పక్షోత్స వాల సందర్భంలో సేఫ్టీ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, ఎస్ఓటు జీఎం కొత్తగూడెం, అలాగే మందమర్రి ఏరియా ఎస్ఓటు జీఎం. జి.ఎల్. ప్రసాద్ కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేఫ్టీ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని, అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వీటిని పాటించడం వల్ల ప్రమాదాలు తగ్గి సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని చెప్పారు. సంస్థ మనుగడ కోసం ఉద్యోగులు వందశాతం పనిగంటల వినియోగం చేయాలి అని సూచించారు. మందమర్రి ఏరియా ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల రక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రక్షణ పరికరాలు, పనిముట్లను వాడాలని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని, అందుకే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి అని సూచించారు. సింగరేణి సంస్థ లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అని పేర్కొన్నారు. గనిలో అనుకోకుండా జరిగే ప్రమాదాల సమయంలో ఉద్యోగులకు అందించే ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) గురించి ఫస్ట్ ఎయిడ్ సభ్యులు ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. లఘు నాటికతో రక్షణపై అవగాహన రక్షణ జాగ్రత్తలపై కమ్యూనికేషన్ సెల్, మందమర్రి ఏరియా నిర్వహించిన లఘు నాటిక ఉద్యోగులను ఆకట్టుకుంది. రక్షణకు




సంబంధించిన ముఖ్య సందేశాలను సరళంగా ఉద్యోగులకు చేరవేయడంలో ఈ నాటిక ప్రధాన పాత్ర వహించింది. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ వి. వెంకటరాజు, డివైస్ ఇఇ అండ్ ఎం, ఏం. డబ్ల్యూ. ఎస్. కార్పొరేట్ వివి మధుకర్, డివైజీఎం, వి.కే. సి.ఏం., కొత్తగూడెం, జివిటిసి మేనేజర్ టి. శ్రీధర్, శిక్షకులు అశోక్, జివిటిసి సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆర్.కె-7 గని అధికారులతో సేఫ్టీ జీఎం సాయిబాబా

## ఆర్.కె 7 గనిని సందర్శించిన సేఫ్టీ జీఎం

నస్పూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 7 గనిని సింగరేణి సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ సాయిబాబా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గనిలోకి దిగి 2ఎన్-20 ప్యానల్ ప్రాంతానికి వెళ్లి అక్కడి పని ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న కార్మికులను కలిసి, వారు పాటిస్తున్న రక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో వారికి ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికులతో ముచ్చటించారు. గనిలో రక్షణ ప్రమాణాలు మెరుగుపరచడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, గ్రూప్ ఇంజనీర్ మోహన్, గని మేనేజర్ జె. తిరుపతి, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్ రావు, ఇంజనీర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి భూక్యా బుజ్జి

## పులిమడుగు ప్రజల సంక్షేమానికి కృషి చేస్తా

రామకృష్ణాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పులిమడుగు ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని, గ్రామాభివృద్ధికి పాటు పడతానని సర్పంచ్ అభ్యర్థి భూక్యా బుజ్జి అన్నారు. శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ భూక్యా దేవి, మాజీ సర్పంచ్ భూక్యా రాజు, వివిధ వార్డ్‌ల అభ్యర్థులతో కలిసి గ్రామం లోని ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కారించి, పులిమడుగు ప్రజలకు సుపరిపాలన అందజేస్తానని అన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### - జైపూర్ సిఐ నవీన్

జైపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని జైపూర్ సీఐ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం కిష్టాపూర్, ఇందారం, శెట్టిపల్లి గ్రామాలలో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అలాగే శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అభ్యర్థులను సన్మానిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

## ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులకు సన్మానం

ఆసిఫాబాద్, డిసెంబర్ 12,ప్రభాతవార్త:

రెండో స్థానిక ఎన్నికల్లో తొలి విడతలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఆసిఫాబాద్ నియోజకవర్గంలో గెలిచిన అభ్యర్థులను స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి ్మ సన్మానించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కేరమేరి, గాదిగూడ మండలాల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లుగా గెలిచిన అభ్యర్థులను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపు అనేది ప్రజలకు సేవ చేయడానికి దొరికిన గొప్ప అవకాశమని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అభినందనల కార్యక్రమంలో పలు మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పరిశీలకురాలు

సారంగాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలో రెండో విడత ఎన్నికల నేపథ్యంలో మండలంలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు అయోష మస్రత్ ఖానం శుక్రవారం ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ధని గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలించి, స్థానిక అధికారులకు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి గంగాధర్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా పరిశీలకురాలు

## హ్యాట్రిక్ అవకాశం ఇస్తే అభివృద్ధి బాటలు

### - మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

సిర్పూర్ (టి), డిసెంబర్ 12 ప్రభాతవార్త:

సిర్పూర్ (టి) గ్రామపంచాయతీ ప్రజలు గత రెండు మార్లు సర్పంచ్ గా ఆదరించి గెలిపించారని ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మళ్లీ మూడోసారి సిర్పూర్ గ్రామపంచాయతీ ప్రజలు ఆదరించి గెలిపిస్తే పంచాయతీని మరింత అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సిర్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తఫీమా పర్వీన్ కిజర్హుస్సేన్ అన్నారు. బెస్తవాడ నుండి ర్యాలీగా భారీ సంఖ్యలో కార్యకర్తలు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ ప్రజలు ఆదరించి గెలిపించాలని గెలిపిస్తే పలు అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు పంచాయతీలో రోడ్ల అభివృద్ధి నీటి సమస్యల పరిష్కారం పలు మౌలిక వసతుల కల్పనకు పాటుపడ్డానని ఆయన అన్నారు. మూడోసారి గా సిర్పూర్ పంచాయతీ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.



ప్రచార ర్యాలీలో పాల్గొన్న మూజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

## పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు

జైపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో జోనల్ ఆఫీసర్స్ ఆర్.ఓ, పి.ఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లక్ష్మీనారాయణ కార్యక్రమానికి హాజరై బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ నిర్వహణపై ప్రేసిడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎం.పీ.డీ.ఓ గుర్రాల సత్యనారాయణ, తహశీల్దార్ వనజ రెడ్డి, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ విద్యాసాగర్, ఎంపీవో శ్రీపతి బాపు రావు, ఎం.ఈ.ఓ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో సూచనలు ఇస్తున్న అధికారి

# ఎనిమిది మండలాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి..

## మద్యం దుకాణాలు మూసివేత - 14న రెండవ విడత పోలింగ్




**ఆదిలాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలు డిసెంబర్ 14వ తేదీ (ఆదివారం) ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదిలాబాద్ గ్రామీణం, మావల, బేలా, జైనథ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్ మండలాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ రోజు సాయంత్రం 5:00 గంటలలోపు ప్రచారం ముగించారు. ప్రచారం ముగిసిన తరువాత బహిరంగ సభలు, ర్యాలీలు, మైక్ అనౌన్స్‌మెంట్లు, మోటార్‌షోలతో పాటు ఎటువంటి కార్యక్రమాలకు నిర్వహించకూడదని, కఠినంగా నిషేధ ఆజ్ఞలు అమలు పర్చడం జరుగుతుంది. ఎన్నికల ప్రశాంతత దృష్ట్యా, సంబంధిత ఎనిమిది మండలాల్లో బీ.163 బీఎన్ఎస్ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు నేటి సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధం. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే, ఎనిమిది మండలాల్లోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. డిసెంబర్ 14న పోలింగ్ అనంతరం, అదే రోజు మధ్యాహ్నం తర్వాత మండల కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగడంతో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరుగేందుకు అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## నూతనంగా గెలుపొందిన అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

నూతనంగా గెలుపొందిన సిరికొండ మండలంలోని పొన్న సర్పంచ్ చౌహన్ భారతిబాయి సూర్యకాంత్ పాటిల్, ఇచ్చొడ మండలం దాబా(బి) సర్పంచ్‌గా ఈశ్వర్, కామగిరి సర్పంచ్‌గా సుధాకర్‌రెడ్డి, చించొలి ఉపసర్పంచ్ మతీన్, ఇచ్చొడ వార్డు మెంబర్లుగా గెలుపొందిన సాబీర్, గణేష్, సమిఉల్లా, గుండాల సర్పంచ్ రషీద్‌లను శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. మీ గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు.




సర్పంచ్ అభ్యర్థి కంబాల తిరుపతిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

## బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### - పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి

**తాండూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పులుగం తిరుపతి కోరారు. తాండూర్ లో బిజెపి సర్పంచ్ అభ్యర్థి కంబాల తిరుపతి తరఫున నాయకులు ఇంటింటికి తిరిగి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నేతలు మోసపూరిత హామీలు ఇస్తూ ఓటర్లను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిజెపి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు. తాము నిరంతరం ప్రజల పక్షం నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కంబాల తిరుపతి ఉంగరం గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏమాజీ, శ్రీకృష్ణదేవరాయలు, భరత్ కుమార్, శేషగిరి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో ఈ నెల 13న జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష 2026 కోసం మొత్తం 6 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు జిల్లా ఎస్పీ నితికాపంత్ శుక్రవారం తెలిపారు. పరీక్ష రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో సెక్షన్163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సెక్షన్ ప్రకారం పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధమని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఇంటర్ నెట్, జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏ సమూహాలు, జనం గుంపులు గుమిగూడటం అనుమతించబడదన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే ఎవరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుని, శిక్షార్హులుగా పరిగణిస్తామని, పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రజలు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

**ఇచ్చోడ, ప్రభాతవార్త:**



ఇచ్చోడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన కోడప జలై జాకు, ఉపసర్పంచ్ శిరీష్‌రెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ సుపరిపాలన అందించాలని తెలిపారు. వారితో పాటు ఇచ్చోడ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**సారంగాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శుక్రవారం రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు అయోష మస్రాత్ ఖానం మాట్లాడుతూ ఎన్నికల విధులు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ బూతుల వారిగా అప్రమత్తంగా ఉండి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఎమ్మార్వో సంధ్యారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.





## 2919 ఓట్ల మెజారిటీతో విజయం..

**జన్నారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మ భూమేష్ గెలుపు సునామీ సృష్టించారు. జిల్లాలోనే అత్యంత భారీ మెజారిటీ 2919 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పోటీలో ముగ్గురు ఉండగా ఇద్దరు అభ్యర్థులు వీరి సమీపానికి కూడా అందనంత భారీ మెజారిటీ సాధించారు. గత అయిదు సంవత్సరాల కాలంలో తన భర్త చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరో వైపు కూడా చూడకుండా గంప గుత్తగా జక్కు సుష్మ భూమేష్‌ను పెద్ద మొత్తంలో ఓట్లు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ గెలుపు ఒక ప్రబంజనగా మారిపోయింది. విజయం సాధించిన విషయం తెలియగానే అభిమానులు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ తన భర్త చేసిన అభివృద్ధిని చూసి నన్ను ఇంతగా ఆదరించి గెలిపించినందుకు ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ఐదు సంవత్సరాల పదవీ కాలంలో పొనకల్ గ్రామాన్ని ఇంతకు మించి అభివృద్ధి చేసి మీ అందరి అభిమానాన్ని పొందుతానని తెలిపారు. నా గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా ఆడపడుచులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బొక్కలగుట్ట సర్పంచ్ అభ్యర్థికి పెరుగుతున్న ప్రజాదరణ

**మందమర్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న గజ్జి మల్లయ్యకు గ్రామస్థాయిలో పెరుగుతున్న ప్రజాదరణను అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ విమర్శించారు. గజ్జి మల్లయ్యపై మానసికంగా లేదా భౌతికంగా దాడులు జరిగే అవకాశంపై సందేహం వ్యక్తం చేస్తూ, అలాంటి ఘటనలు ఏవైనా జరిగితే దానికి పూర్తిగా అధికార పార్టీ నాయకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుగల గజ్జి మల్లయ్యను కత్తెర గుర్తుపై అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన పక్షంలో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ దాగాం శ్రీనివాస్, ఇంచార్జ్ నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్‌తో పాటు బొక్కలగుట్ట గ్రామ ప్రజలు, గజ్జి మల్లయ్య అనుచరులు పాల్గొన్నారు.

## లక్కారం సర్పంచ్‌గా రేణుకా

**ఉట్నూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



మండలంలోని లక్కారం గ్రామపంచాయతికి నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచ్‌గా అజ్మీరా రేణుక జయచంద్ర ఎన్నికయ్యారు. గురువారం అర్ధరాత్రి వరకు ఎంతో హోరా హోరిగా కొనసాగిన పోరులో తన సమీప అభ్యర్థిపై రేణుక జయచంద్ర 131 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని సర్పంచ్ రేణుక జయచంద్ర అన్నారు.

## స్థానిక ఎన్నికల ప్రచారంలో శ్రీహరిరావు

**సారంగాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావు మండల కేంద్రంతోపాటు కౌట్ల(బి), జామ్ గ్రామాల్లో గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమునాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపా యాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ హయంలో సారంగాపూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని అందుకే కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థి కైతే మద్దతు ఇస్తుందో వారికి ఓటేసి గెలిపించి మీ గ్రామాన్ని, మీ మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, మండల పార్టీ జిల్లా రైతు కిసాన్ మోర్చా అధ్యక్షులు అట్ల పోతారెడ్డి, అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, జిల్లామాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, నాయకులు నవీన్ రెడ్డి, రాజ్ మహమ్మద్, కొట్టే శేఖర్, గాజుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రీహరిరావు

## వందశాతం పోలింగ్‌పై అవగాహన

**ఆదిలాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

వందశాతం పోలింగ్ నమోదు అయ్యేందుకు గ్రామాల్లో టామ్ టామ్ నిర్వహించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ స్లిప్ లతో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి వెంటతీసుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామాల్లో టామ్ టామ్ నిర్వహించాలని ఎంపీడీఓ, పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. వందశాతం పోలింగ్ నమోదుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిటర్నింగ్, ప్రెసిడింగ్ అధికారులు పోలింగ్ సామాగ్రి పరిశీలించుకుని పోలింగ్ కేంద్రానికి బయలుదేరాలని, క్యూ పద్ధతిలో ఓటింగ్ జరిగేలా చూసుకోవాలన్నారు. ఓటు వినియోగించుకునే అంశంపై సందేహం ఉంటె ఓటర్లకు తెలియజేయాలన్నారు. పోలింగ్ నమోదు వివరాలను టిపోల్ పోర్టల్ నమోదు చేయడం జరుగుతుందని, పలు మార్లు పరిశీలించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. కౌటింగ్ ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, డిఎల్పీవో ఫణిందర్, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జోనల్, సెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# సప్తశక్తి సంగం మాతృ సమ్మేళనం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

మండలంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం (మాతృ సమ్మేళనం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ మధుశ్రీ సంజీవ్ సావోజీ, విద్యా భారతి అఖిల, భారతీయ కార్యదర్శి సభాధ్యక్షులు వేంకట లక్ష్మీ, సరస్వతి విద్యా పీఠం ప్రాంత కార్యదర్శి కే భారతి, రేడియో అనౌన్సర్ ఆదిలాబాద్ పాల్గొన్నారు. ఈ మాతృ సమ్మేళనాన్ని ఎక్కడా లేని విధంగా, ఘనంగా మన శిశు మందిర్ ఆచార్యులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా మన కేంద్ర సంస్థ అయిన విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ న్యూఢిల్లీ వారు ఒక ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం మాతృ సమ్మేళనాలని సప్తశక్తి సంఘం పేరుతో నిర్వహించాలని నిర్ణయించారని, మండలంలోని మాతృ మూర్తులందరినీ ఆహ్వానించడం జరిగిందని అన్నారు. శ్రీ సరస్వతీ శిశు మందిరం సమాజ పోషితం కాబట్టి సమాజం కోసం నిత్యం ఆలోచించేటువంటి ఆర్గనైజేషన్ మన సరస్వతీ శిశుమందిర్. అందుకే అనేక రకాల కార్యక్రమాలు చేస్తూ ఉండడంవల్ల విద్యతోపాటు, ఆధ్యాత్మికం, స్వదేశీ, స్వభాష, పర్యావరణం, పౌర విధులు, మొదలగు అంశాలపైన విద్యార్థులు అవగాహన కలిగి ఉంటారన్నారు. మన భారతీయ ఆలోచన ప్రతి ఇంటింటికి వెళ్లాలని, స్వదేశీ వస్తువుల ఉత్పత్తి విక్రయం పెరగాలని, పర్యావరణ రహిత మైనటువంటి జీవనం మనం గడపాలనీ, ఫలితంగా మన యొక్క హైందవ సంస్కృతి విస్తృతంగా పెరగాలనే, అనే ఉద్దేశంతో మహిళల మనసులో సాకారాత్మక మైనటువంటి, భారతీయ ఆలోచన స్థాపించ బడాలనటువంటి, ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందనీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ భారతదేశ వికాసంలో మహిళల పాత్ర పెంపొందించడం, పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లి పాత్రను భారతదేశానికి చాటి చెప్పడం, మాతృత్వం యొక్క గౌరవాన్ని పెంపొందించడం, సామాజిక పని పట్ల మహిళలను ప్రేరేపించడం, జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల స్ఫూర్తిదాయకమైన ప్రదర్శనలు, ప్రసంగాలు తల్లులను గౌరవించడం, ప్రతిజ్ఞలు, కరపత్రాల వైవిధ్య భరిత మైనటువంటి ఆసక్తిని కలిగించేటువంటి మహిళల క్రియాశీలత పెంచే విధంగా, మహిళలలో ఆత్మాభిమానాన్ని పెంచే విధంగా మన వక్తలు, మన కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ "సప్తశక్తి సంఘం" ఆధ్వర్యంలో మహిళల సర్వోన్నత అభివృద్ధి వికాసం అనే అంశం పైన పరిశోధన నిర్వహించాలని నిర్ణయించారు. భారతదేశంలోని స్త్రీలందరూ కూడా కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమ అని ఏడు శక్తులను కలిగి ఉన్నట్లయితే ఆ కుటుంబం అద్భుతంగా తీర్చి దిద్దబడుతుందని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట మహిళను అవునూరి సక్కుబాయి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యపు వార్ పద్మ, పాఠశాల ప్రధాన ఆచార్యులు వొర్ని వెంకటరమణ, వొర్ని స్వప్న ఆచార్య బృందం, దాదాపు 150 మాతృ మూర్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉట్నూర్ సర్పంచ్ జాదవ్ అనిత

**ఉట్నూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**

హోరహోరిగా కొనసాగిన పంచాయతీ ఎన్నికల్లో ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతి విజేతగా స్వతంత్ర అభ్యర్థి జాదవ్ అనిత విజయం సాదించారు. భాజపా మద్దతుదారు అభ్యర్థి బానోత్ సంగీత పై 440 ఓట్ల తేడాతో గెలుపొందారు. అనిత 1724 ఓట్లు రాగా, సంగీతకు 1284 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి మెస్రం భాగ్యలక్ష్మికి 1024 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. గురువారం అర్ధరాత్రి దాటే వరకు బ్యాలెట్ పత్రాల లెక్కింపు కొనసాగడంతో ఫలితం కోసం ఉత్కంటగా ఎదురు చూసారు. నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసి మెజార్టీతో గెలుపించిన గ్రామపంచాయతి ప్రజలకు రునపడి ఉంటానని అనిత అన్నారు. ఉట్నూర్ గ్రామపంచాయతితో పాటు లింగోజి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జాదవ్ మాయ, నాగాపూర్ జాదవ్ కల్పన, పులిమడుగు ఆడే నిలబాయి, దంతనపల్లి అంకవ్వ, శ్యామ్‌నాయక్ తండ కౌసల్య, మత్తడిగూడ తిరుపతి, సాలేవాడ(బి) రాధాబాయి, చింతకర రఘునాథ్, నర్సాపూర్(బి) గంగారాం, దొంగచింత జుగాదిరావు, గన్‌పూర్ ఆనందరావు, గోండుగూడా(జీ) సుమన్, సాలెవడా(కే) తులసిరామ్, శ్యామ్‌పూర్ దీపక్, బిర్సాపేట్ సరిత, లక్షెట్టిపేట్ వనిత, చెరువుగూడా భగవంతరావు, చందూరి ఆత్రం ప్రేమల, హస్నాపూర్ జాదవ్ విమల, ఉమ్రి టేకం కవిత, హీరాపూర్ జె గంగారాం, జైత్రంతాండ పరశురాం, కన్నాపూర్ జరియాబాయి, కుమ్మరితాండ భీం లింగు, నడంగుడా సుశీలబాయి, సాకేర జె సుమిత్ర, తాండ్ర కొత్మబాయి, వడ్గల్‌పూర్ కె కోరింగ నరేష్, ఎంద రాథోడ్ కిరణ్, బాబాపూర్ మెస్రం గంగాదేవి, కామాయిపేట్ మడవి భీమ్రావు, గంగాపూర్ శేస నారాయణ, టక్కుగూడా విజయలక్ష్మి, మారుగూడా మధు, సాకేరా(బి) లింగు, నర్సాపూర్(జై) జుగాదిరావులు విజయం సాధించారు.

## పార్ట్ టైం స్వీపర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలి

**- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్, డైరెక్టర్లను కలిసి వినతిపత్రం ఇచ్చిన పార్ట్ టైం స్వీపర్లు**

**తాండూర్, డిసెంబర్, 12 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని గ్రంథాలయాలు పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర గ్రంథాలయ యూనియన్ అధ్యక్షులు చాగంటి అయోధ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, డైరెక్టర్ శ్రీహరి లను శుక్రవారం అఫ్జల్గంజ్ లోని సిటీ సెంటర్ లైబ్రరీలో నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలను నమ్ముకుని గత 20 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్స్ పనిచేస్తూ చాలీ చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పార్ట్ వేతనాలు పెంచాలన్నారు. చైర్మన్, డైరెక్టర్ సానుకూలంగా స్పందించి పూర్వం పెంచిన జీవోలు ఆధారంగా జీతాల పెరుగుదల, ఉద్యోగ భద్రత గురించి చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్స్ యూనియన్ అధ్యక్షులు పిట్ట హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కాస్తాల మధు, గౌరవ అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, కోశాధికారి ఖమ్మంపాటి మధుసూదన్, సహాయ కార్యదర్శి సయ్యద్ సలీం, చెరుకుపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు, పార్ట్ టైం స్వీపర్లు